విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా
గురువారం 23 నవంబర్ 2023
4 పేజీలు



సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం జగనన్నది:ఎంపి ఆదాల

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : నెల్లూరు రూరల్ నియోజక వర్గంలోని 2వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో పలు అభివృద్ధి నిర్మాణ పనులకు బుధవారం నెల్లూరు పార్లమెంట్ సభ్యులు,ఆదాల ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. డివిజన్ లోని గుడిపల్లిపాడు గ్రామంలోని సాయిబాబాగుడి సమీపంలో అభివృద్ధి నిర్మాణ పనులకు ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి నగర మేయర్ పొట్లూరి స్రవంతిజయవర్ధన్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి,1,2వ డివిజన్స్ కార్పొరేటర్స్ పడిగినేటి రామమోహన్ యాదవ్, జానా నాగరాజ్ గౌడ్, సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, నెల్లూరు పవన్ కుమార్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి తదితరులతో కలసి శంకుస్థాపన చేయడం జరిగింది. సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గుడిపల్లిపాడు గ్రామంతో తనకు విడదీయరాని అనుబంధం ఉందన్నారు.తాను చిన్నప్పుడు ఇక్కడే స్కూల్లో చదువుకునేవారమని తనతో కూడా చదువుకున్న తన మిత్రులు చాలామంది ఇప్పటికి ఇక్కడ ఉన్నారని ఆ విషయాలను తలుచుకుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరిగిందనిఆదాల తెలిపారు. ప్రజల వద్దకే సంక్షేమ పథకాలను అందించిన ఘనత భారతదేశంలో జగన్మోహన్ రెడ్డికి మాత్రమే ఉందన్నారు. గతంలో అనేక కార్యక్రమాల కోసం ఎంపీడీవో, తాసిల్దారు కార్యాలయాల చుట్టూ తిరిగే ప్రజలకు వారి వారి గ్రామాల్లోనే గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసి వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలను గడప వద్దకే చేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. పేద మధ్య తరగతి ప్రజల ఆర్థిక అభివృద్ధికి మరింత తోడ్పాటును ప్రభుత్వం అందించింది అన్నారు. విద్య వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చి కార్పొరేట్ విద్యకు ధీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నాయని, పేద పిల్లలకు నాణ్యమైన విద్యా సామాగ్రిని ఉచితంగా అందిస్తూ మంచి విద్యను అందిస్తున్నటువంటి అంశాలను ప్రజలు గుర్తు చేసుకోవాలని . రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా తనకు మద్దతుగా ప్రజలు నిలవాలని ఆదాల ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు రెండవ డివిజన్లో ఒక కోటి 60 లక్షల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయడం జరిగిందని, ప్రస్తుతం 55 లక్షల రూపాయలతో అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, రానున్న రోజుల్లో డివిజన్ అభివృద్ధి దృష్టిలో ఉంచుకొని మరో 1.50 కోట్లు మంజూరు చేస్తున్నానని తెలియజేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి నెంబర్ వన్ స్థానంలో ఉంచడమే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన ఆదాల ప్రభాకర్ రెడ్డికి 2వ డివిజన్ ప్రజలు, నాయకులు కార్యకర్తలు, ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఓ.మురళీరెడ్డి, నెల్లూరు ప్రసన్నరెడ్డి, వేదీచర్ల రాజారెడ్డి, విశ్వనాథ్, బాలచంద్ర, పిగిలాం సురేష్, పడిగినేటి ప్రసాద్, మహేష్, సేతురాం, కొమరిక ప్రసాద్, మల్లు సుధాకర్ రెడ్డి, కొండేటి నరసింహారావు, పద్మజయాదవ్, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

సర్వేపల్లి లో 5023 ఎకరాలకు పట్టాలు

పట్టాలు పంపిణీ కార్యక్రమంలో కాకాని

విశాలాంధ్ర-ముత్తుకూరు: సర్వేపల్లి నియోజకవర్గంలో 5023 ఎకరాల అసైన్డ్ భూములను పట్టా భూములుగా మార్చి రైతులకు అందజేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక మత్స్య కళాశాల ఫంక్షన్ హాల్లో జరిగిన భూములకు పట్టాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఏ నియోజకవర్గంలో కూడా అసైన్డ్ భూములకు పట్టాలు ఇంత మొత్తంలో ఇవ్వలేదని కేవలం సర్వేపల్లి నియోజకవర్గంలో మాత్రమే పెద్ద మొత్తంలో పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటివరకు భూముల కారణంగా రైతులు ప్రభుత్వము నుండి ఎలాంటి లబ్ది పొందలేక పోయారన్నారు. అలాగే వాటిని తమ సొంత అవసరాలకు అమ్ముకోవాలన్న అనేక సమస్యలు ఎదురయ్యే వన్నారు. గతంలో రాష్ట్రాన్ని పాలించిన ప్రభుత్వాలు చుక్కల భూములను, అసైన్డ్ భూములను పట్టా భూములుగా మార్చి రైతులకు మేలు చేకూర్చలేకపోయారన్నారు. అసైన్డ్ భూముల రైతుల సమస్యలను తాను తెలుసుకొని మంత్రి అయినందున నేరుగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి రైతుల ఆవేదనను వ్యక్తం చేయడం జరిగిందన్నారు. దాంతో సమస్యను పరిష్కరించేందుకు అసైన్డ్ భూములను, చుక్కల భూములను పట్టా భూములుగా మార్చి రైతులకు అందించేందుకు ముఖ్యమంత్రి స్పందించారన్నారు. అలాగే పరిశ్రమల శాఖ మంత్రి అమర్నాథ్ కూడా సహకరించడంతోనే తాను అసైన్డ్ భూములను పట్టా భూములుగా మార్చగలిగానని ఆయన తెలిపారు. నారికేల్లపల్లి పంచాయతీలో 120 ఎకరాలు ఏపీఐఐసీ తీసుకునేందుకు సిద్ధంగా ఉందని, ఆ భూములకు ఎగరాకు సుమారు 50 లక్షల రూపాయల వరకు చెల్లించి తీసుకోవడం జరుగుతుందన్నారు. ముత్తుకూరు మండలంలో 288 ఎకరాలు, 377 మంది రైతులకు చెందినవని వాటన్నింటికీ పట్టాలు ఇస్తున్నామన్నారు. ముత్తుకూరు మండలంలో భూములకు అత్యంత విలువ కలిగి నవని అందువల్ల మార్కెట్ విలువకు కొనుగోలు చేసిన రైతులకు ఎంతో మేలు చేకూర్తుంది అన్నారు. మండలంలో ఈపూరు బిట్ వన్, ఆముదాలపాడు, నారికేల్లపల్లి గ్రామాలకు చెందిన రైతుల భూములకు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ గండవరం సుగుణ, జడ్పిటిసి బందెల వెంకట రమణయ్య, సచివాలయ గృహసారధుల కన్వీనర్ నెల్లూరు శివప్రసాద్, నాయకులు దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, మునుకూరు రవికుమార్ రెడ్డి, దువ్వూరు విశ్వమోహన్ రెడ్డి, పోలిరెడ్డి చిన్నపరెడ్డి, కాటంరెడ్డి వసంత కుమార్ రెడ్డి, దయాకర్ రెడ్డి, చెంగారెడ్డి, కాకుటూరు లక్ష్మణ్ రెడ్డి, రాగాల వెంకటేశ్వర్లు, మామి డాల సీనయ్య, కట్ట సుబ్బయ్య, పెదపాలెం సుబ్బయ్య, గోవిందయ్య,ముత్యం గౌడ్, సర్పంచులు అన్నాబత్తిన కృష్ణవేణి, మస్తాన మ్మ, ఎంపీటీసీ సభ్యులు నవీద్ భాషా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వ్యవసాయ పనులపై నాయకులు, అధికారుల సమీక్ష

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండల రైతాంగానికి సాగునీరు విడుదల తో పాటు కాలువ పూడికతీత పనులు శరవేగంగా పూర్తి చేసి రైతు కష్టాలు తెలిసిన వ్యక్తి రైతు బాంధవుడుగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కి మనుబోలు మండల రైతాంగం మంత్రి కాకానికి రుణపడి ఉంటామన్నారు. బుధవారం మనుబోలు మండల ఎంపీడీవో కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో వైసిపి నాయకులు మాట్లాడుతూ చరిత్రలో లేని విధంగా రైతుల కష్టాలు ఎరిగిన మంత్రిగా సాగునీటిని విడుదల చేయడంతో పాటు కాలువ పనులను శరవేగంగా పూర్తి చేసేందుకు ఎప్పటికప్పుడు అధికారులు నాయకులను అప్రమత్తం చేస్తూ ముందుకు సాగిన మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సేవలు మరువలేవమని పేర్కొన్నారు. మనుబోలు మండల రైతాంగానికి సాగునీరు విడుదల ధ్యేయంగా సాగిన మంత్రికి రైతుల పట్ల ఎనలేని ప్రేమ ఉందని అన్నారు. మండలంలోని కాగితాల పూర్ చెరువు తో సహా 11 చెరువులకు నీరు అందించడం జరుగుతుందని తెలిపారు. కష్టకాలంలో కూడా రెండు టీఎంసీల సాగునీటిని మంత్రిగారు అందించారన్నారు. ఒక్క చుక్క నీరు వృధా కాకుండా రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మనుబోలు ,పిడూరు పాలెం, బంగారమ్మ చెరువులో కాలువల పూడిక తీతే సాగునీరు పారవని మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి పనులు పూర్తి చేసేందుకు కృషి చేశారని, అందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు .మండలంలోని అన్ని గ్రామాల రైతులకు సాగునీరు అందుతాయని తెలిపారు. సోమవారం నుండి మనుబోలు సప్లై ఛానల్ కూడా నీరు వదలడం జరుగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో మన్నెమాల సాయి మోహన్ రెడ్డి, బొమ్మిరెడ్డి హరి గోపాల్ రెడ్డి, దాసరి భాస్కర్ గౌడ్, ముంగర రవీందర్ రెడ్డి, ఏలూరు భాస్కర్ రెడ్డి, మహేంద్ర వర్మ,నవకోటి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సిడిపివోకు సమ్మె నోటీసు అందజేసిన అంగన్వాడీ వర్కర్లు

విశాలాంధ్ర – కావలి: అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర పిలుపు మేరకు సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం కావలి సిడిపిఓ సౌజన్యకు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం గౌరవ అధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి మరియు హెల్పర్ల సమస్యను నాలుగున్నర సంవత్సరాల నుండి పరిష్కరించకపోవడంతో వారి న్యాయమైన కోరికలను పరిష్కరించాలని ఎన్నో సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి తెలుపుకున్నప్పటికీ పరిష్కారం కాకపోవటంతో వచ్చేనెల 8వ తేదీ నుండి సమ్మెకు దిగుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 2022వ సంవత్సరంలో సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాట్యుటీ అమలు చేయాలని ఇచ్చిన తీర్పు నేటికీ రాష్ట్రంలో అమలు కాలేదన్నారు. 2017 వ సంవత్సరంలో టీఏ బిల్లులు, ఇతర బకాయిలు ఇప్పటికీ ఇవ్వలేదని, సెంటర్ల నిర్వహణకు అంగన్వాడీలే పెట్టుబడులు పెట్టే పరిస్థితి కి నెట్టబడిందన్నారు. కొత్తగా గర్భిణీలు, బాలింతలకు ఫేస్ యాప్ తీసుకొచ్చిందని దీనివలన ఫోనులు పనిచేయకపోయినా, నెట్ సిగ్నల్ లేకపోయినా అమలు చేయాల్సిందేనని అధికారులు మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సెంటర్ల పర్యవేక్షణ పేరుతో ఫుడ్ కమిషన్, ఎమ్మెల్ కే, ఎంపిడిఓ, తహసిల్దార్, రాజకీయ నాయకులు, ఇలా అనేకమంది విజిట్ల పేరుతో అంగన్వాడీలను అవమానిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని, అయినా అంగన్వాడీలు వారి బాధ్యతను, విధి నిర్వహణ సక్రమంగా చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ, పెన్షన్ విధానం అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్

ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం: కలెక్టర్

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: ఉదయగిరి తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో జగనన్న కు చెబుదాం కార్యక్రమం బుధవారం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ కు మెట్టప్రాంత ప్రజా సమస్యలు వెల్లువెత్తాయి. జోరు వానలో సైతం నిర్వి రామంగా ఈ కార్యక్రమం కొనసాగింది. జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికిన జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్ ఉదయగిరి ప్రాంత ప్రజలసమస్యలపై వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా ఉదయగిరి ప్రాంతంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని, టౌన్ లో నీటి సమస్య అధికంగా ఉన్నందున మంచినీటి సమస్య కల్పించాలని, పారిశుద్ధ్య నివారణకు చర్యలు చేపట్టాలని, కోతులు,కుక్కల బెడద ఎక్కువగా ఉన్నందున వాటిని అరకట్టేందుకు చర్యలు చేపట్టాలని, బీసీ కాలనీలో ఉమ్మడి స్మశానాలకు వెళ్లే మార్గంలో రోడ్డు వసతి

2లో

పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం

విశాలాంధ్ర- అనుమసముద్రంపేట: విద్యార్థులు విద్యార్థి దశలో పుస్తక పఠనంకు ప్రాధాన్యత ఇవ్వాలని పుస్తకాలు చదివినందు వల్ల విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చుని తద్వారా భవిష్యత్తు బంగారం అవుతుందని కేజీబీవీ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మమ్మ తెలిపారు. ఏ.యస్. పేట శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సమావేశం కస్తూర్భా విద్యాలయంలో ప్రిన్సిపాల్ పి. శ్రీలక్ష్మమ్మ అధ్యక్షతన నిర్వహించారు.ముందుగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పుస్తకపఠనం మంచి అలవాటని చిన్ననాటి నుండి నీతికథలు,భక్తి కథలు చదవడం ద్వారా ఊహాశక్తి,విషయ పరిజ్ఞానంతో పాటు నైతిక విలువలు పెంపొందుతాయని తెలిపారు. లైబ్రేరియన్ ఓ.శ్రీనివాసరాజు గ్రంథాలయ వారోత్సవాల ప్రాముఖ్యతను తెలియచేసారు.ఈ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన,వక్తృత్వ పోటీలలో విజేతలైన విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, పెద్ద బాలశిక్ష లాంటి పుస్తకాలను బహుమతులుగా అందచేశారు.ఈ కార్యక్రమంలో కస్తూర్భా విద్యాలయ విద్యార్థినులు, ఉపాధ్యాయినులు, నాణేల సేకరణకర్త వాయిజ్ పాల్గొన్నారు.

స్కూల్ విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో ఆటోలో ప్రయాణిస్తున్న స్కూల్ విద్యార్థులకు బుధవారం పెను ప్రమాదం తప్పింది. స్కూల్ విద్యార్థులు ప్రయాణిస్తున్న ఆటో బోల్తా కొట్టబోయింది. తేలికపాటి వర్షాలకే రోడ్లపై పెద్ద ఎత్తున నీరు చేరడంతో గుంటలో పడి ఆటో బోల్తా కొట్టబోయింది. ఆటో డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో స్కూల్ విద్యార్థులకు పెను ప్రమాదం తప్పింది. విద్యార్థులకి ఎలాంటి ప్రమాదం జరగపోవడంతో వారి తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

బాలల సదనం, స్వర్ణ స్వయంకృషిల అధికారుల తనిఖీ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :జువైనల్ వెల్ఫేర్ కరెక్షనల్ సర్వీసెస్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ స్ట్రీట్ చిల్డ్రన్ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని బాలికా సదనమును, స్వర్ణ స్వయంకృషి స్పెషల్ హోం లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బాలల సంక్షేమ కమిటీ చైర్మన్ వేము రామాంజనేయులు, జిల్లా పర్యవేక్షణ అధికారి పి. బాల ప్రభాకర్ లు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతితో జిల్లాలో నడపబడుతున్న బాలల సదనములను తాత్కాలిక రెన్యువల్ ఇచ్చు ప్రక్రియలో భాగంగా తనిఖీ చేయడం జరిగిందని వారు అన్నారు. హోమ్ లో ఉన్న పిల్లలకు కనీస వసతులు, మౌలిక సదుపాయాలు, విద్య, వారికి అవసరమైన బెడ్స్ ను పరిశీలించారు. పిల్లల పట్ల హోం నిర్వాహకులు ఏ విధంగా ఉంటున్నారో అని పిల్లలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ప్రాజెక్ట్ సిడిపిఓ కె. శర్మిష్ట, డిసిపియు కౌన్సిలర్ పి.అనిత, బాలల సదనం ఇంచార్జ్, సుపరిండెంట్ ఎస్.కె షకీలా బేగం, సిసిఐ బాలికల హోమ్ నిర్వాహకురాలు పి.కోటేశ్వరమ్మ, కె.మంజుల, సి.హెచ్. అరుణ తదితరులు పాల్గొన్నారు.

అత్యాధునిక టెక్నాలజీతో సెంటర్లతో సేవలు

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: దక్షిణాసియాలోనే మొట్టమొదటి అత్యంత అత్యాధునిక టెక్నాలజీతో అధునాతన సైబర్‌నైఫ్ రోబోటిక్ రేడియో సర్జరీ సిస్టమ్‌ను, అపోలో క్యాన్సర్ సెంటర్లతో సేవలందించనున్నట్లు, సీనియర్ కన్సల్టెంట్, రేడియేషన్ ఆంకాలజీ డాక్టర్ మహదేవ్ పోతరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్యాన్సర్ బాధితుల సంరక్షణను ఈ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అత్యాధునిక సేవలను అందించనున్నట్లు తెలిపారు. శరీరంలో ఎక్కడైనా అత్యంత ఖచ్చితమైన, సమగ్రమైన రేడియేషన్‌ను అందించడానికి హైఎండ్ రోబోటిక్స్, అడ్వాన్స్‌డ్ ఇమేజింగ్, అధునాతన సాఫ్ట్‌వేర్‌లు సబ్ మిల్లీమీటర్ ఖచ్చితత్వంతో వస్తాయని తెలిపారు. చికిత్స చేయలేని కణితులకు, చికిత్స చేయడంలో అసమానమైన పద్ధతి, రోగులను త్వరగా కోలుకునేలా చేయడంతోపాటు వారి జీవన నాణ్యతను గణనీయంగా మెరుగుపరుస్తుందని తెలిపారు. సైబర్‌నైఫ్ సిస్టమ్ ప్రవేశం క్యాన్సర్ సంరక్షణ టెక్నాలజీలో ఒక గొప్ప క్షణాన్ని సూచిస్తుందని తెలిపారు. దక్షిణాసియాలో ఈ అద్భుతమైన టెక్నాలజీని ప్రవేశపెట్టిన మొట్టమొదటి సంస్థ అపోలో క్యాన్సర్ సెంటర్ అవడం విశేషం అని తెలిపారు.

ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం: కలెక్టర్

ఆ ప్రదేశంలో బోరు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ముస్లిం స్మశాన స్థలంలో ముళ్లపొదలు అలముకొని ఉన్నాయని ఉపాధి హామీ పనులలో వాటిని పూర్తిగా తొలగించాలని కోరారు. అందుకు స్పందించిన కలెక్టర్ సమస్యలను సత్వర్యం పరిష్కరిస్తానని ఆయనకు హామీ ఇచ్చారు. ఉదయగిరిని జిల్లాగా ప్రకటించాలంటూ జిల్లా సాధన కమిటీ అధ్యక్షులు డాక్టర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు వినతి పత్రం సమర్పించారు. ఈ ప్రాంత ప్రజలు పనులు లేక దూర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని , విద్యా, వైద్య సౌకర్యాలు లేక సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని, అదేవిధంగా ఉదయగిరి - నందవరం రోడ్డు గోతులుగా మారి ప్రయాణానికి నరకంగా మారిందని డబల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆయనకు వినతిపత్రం సమర్పించారు, పై సమస్యలన్నీ ప్రభుత్వానికి సమర్పించి తగు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కూర్మానాద్, ఆత్మకూర్ ఆర్డీవో మధులత,జిల్లా ఉన్నతాధికారులు, అన్ని శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

విజయవంతంగా మా నమ్మకం నువ్వే జగనన్న

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: విజయవంతంగా బుధవారం వలేటివారి పాలెం మండలంలోని కొండసముద్రం సచివాలయం నందు "మా నమ్మకం నువ్వే జగనన్న " "ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని సర్పంచ్ లు మన్నం వెంగమ్మ,వింజం వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పిటీసీ ఇంటూరి భారతి, మండలవైసీపీ అధ్యక్షులు పరిటాల వీరాస్వామి,మన్నం వెంకట రమేష్ జేసీఎస్ మండలకన్వీనర్ అనుమోలు వెంకటేశ్వర్లు హాజరైనారు. ఈ సందర్భంగా అధికారులు , ప్రజా ప్రతినిధులు,వైసీపీ నాయకులతో కలిసి ముందుగా సచివాలయం పరిధిలో సీఎం జగనన్న ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు ఎంత లబ్ది పొందింది వారికి తెలియజేసేలా "సంక్షేమ పథకం బోర్డు "ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ సుమంత్ పంచాయతీ కార్యదర్శులు కుమార్,రవికుమార్, సచివాలయం సిబ్బంది, వైసీపీ సీనియర్ నాయకులు ఇంటూరి హరి బాబు,నాయకులు గురిజాల క్రిష్టయ్య, అనుమోలు వెంకటస్వామి, కుంబాల క్రాంతి కుమార్,కొల్లి వెంకట నరసింహం,సైయద్ సాలేహా,సైయద్ అక్బర్,ఖాదర్ మొహిద్దీన్,నలమోతు హరిబాబు,మన్నం వేణు, వలేటి వెంకటేశ్వర్లు, చిరుమామిళ్ల వెంకట సుబ్బయ్య,ఘట్టమనేని శ్రీనివా సులు, మన్నం వెంకట నరసింహం,బాలినేని మాల్యాద్రి,ఉన్నం చిన్నబ్బాయి, కొల్లూరి గోవిందయ్య,టెంకం కొండల రావు,రూపినేని హజరత్తయ్య,గడ్డం మాధవరావు,దివి వీరయ్య,గోసు మాల్యాద్రి,మన్నం హరిబాబు,ఎల్ఐసీ మాల్యాద్రి,రూపినేని రామకృష్ణ సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, వలంటీర్లు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రకాశంలో ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ కార్యశాల

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో వారం రోజుల పాటు సెకండ్ ఇయర్ బీటెక్ ఈసీఈ విద్యార్థులకు జరిగిన పిసిబి డిజైన్ వర్క్ షాప్ ముగింపు కార్యక్రమం ఈ బుధవారం జరిగింది. విశిష్ట సంస్థ డైరక్టర్ సాందీప్ మాటాడుతూ ప్రకాశం ఈసీఈ విద్యార్థులు వర్క్ షాపు లో చూపిన అంకితభావం తనను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. తాము నేర్చు కున్న పరిజ్ఞానంతో సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులను రూపొం దించి మన్ననలను పొందాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో జరిగే రాష్ట్రీయ దేశీయ స్థాయి పోటీలలో వాటిని ప్రదర్శించి కళాశాలకు కీర్తి ప్రతిష్టలను తీసుకొస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. వర్క్ షాప్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రవికుమార్ మాట్లాడుతూ, యాజమాన్యం విద్యార్థులకు అందిస్తున్న వర్క్ షాప్స్, సెమినార్స్, మినీ ప్రాజెక్ట్స్ ఒక వరం అన్నారు. వాటి ద్వారా విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను మెరుగు పరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట సంస్థ ట్రైనర్స్ జి.యల్.వి శాస్త్రి, యన్. అనంత్, జి. విష్ణు తో పాటు ఈసీఈ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ వికే రావు, అసోసియేట్ ప్రొఫెసర్లు రామకోటేశ్వరరావు మరియు మస్తాన్‌వలి పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వం మాది:డిప్యూటీ మేయర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతి ఒక్కరి సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తుందని నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. నెల్లూరు నగర కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కౌన్సిల్ ఏర్పడి నేటికి రెండు సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశామని గత రెండు సంవత్సరాలుగా తాము చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆయన వివరించారు. ఈ సందర్భంగా రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ గతంలో ఎప్పుడు లేని విధంగా రాష్ట్ర చరిత్రలోనే నగర కార్పొరేషన్లో 54 డివిజన్లో గెలుపొందడం జరిగిందన్నారు. నెల్లూరు నగర ప్రజలు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి పట్టం కట్టి 54 స్థానాలకు గాను 54 స్థానాలలో ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వాదించారన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలను చేస్తున్నటు వంటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మేము భాగస్వాములవ్వడం గర్వంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు ఇంతియాజ్, గోగుల నాగరాజు, నాగమణిపాల్గొన్నారు.

మాలకొండయ్యను పరామర్శించిన కోటపాటి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : చేతికి శస్త్ర చికిత్స చేయించుకున్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాలకొండయ్యను పరామర్శించిన కోటపాటి జనార్ధన్. కందుకూరు పట్టణంలోని కోటారెడ్డి నగర్ లో నివాసముంటున్న మాలకొండయ్య ఇటీవల ప్రమాదంలో చేతికి గాయమై శస్త్ర చికిత్స చేయించుకుని తన గృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు కోటపాటి జనార్దన్ రావు బుధవారం ఆయన ఇంటి వద్ద పరామర్శించారు.

విద్యా శాఖ అధికారుల తనిఖీలు

విశాలాంధ్ర - ఉలవపాడు : గత కొన్ని రోజుల క్రితం మండలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ తనిఖీలు నిర్వహించి విద్యాశాఖ అధికారులకు పలు సూచనలు సలహాలు చేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో మండలంలోని విద్యాశాఖ అధికారులు వేగం పెంచారు మండలంలో పలు పాఠశాలను పరిశీలించి పాఠశాల నిర్వహణ విద్యార్థుల విద్యా ప్రమాణాలు నోట్ పుస్తకాల పర్యవేక్షణ మధ్యాహ్న భోజనం తదితర విషయాలపై పరిశీలించి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు మన సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ఇద్దరు ఎంఈఓ లు మరియు సిఆర్పిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ప్రసాదరావు మాట్లాడుతూ మండలంలో ప్రతి పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించే దిశగా అందరూ సహకరించాలని కోరారు.

విజేతలకు బహుమతి ప్రధానం

విశాలాంధ్ర-మర్రిపాడు: మండల కేంద్రం లోని గత బుధ, గురు వారాల్లో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బుధవారం కేజీబీవీ, జడ్పీ హైస్కూల్లో ఇంచార్జ్ గ్రంథాలయధికారి ఆధ్వర్యంలో ఆయా పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన నిర్వహించిన బహుమతి ప్రధాన కార్యక్రమాలలో అందజేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయధికారి నారాయణరావు విజేతలను అభినందిస్తూ పాఠ్యపుస్తకాలతో పాటు గ్రంథాలయ పుస్తకాలను చదవడం ద్వారా ప్రపంచ జ్ఞానం పొందవచ్చని అన్నారు. తీరిక సమయాన్ని గ్రంథాలయ సందర్శానికి కేటాయించుకోవాలని విద్యార్థులకు సూచించారు. అంబేద్కర్, కలాంలాంటి ఎందరో మహనీయుల అంతా గ్రంథాలయాలను వినియోగించుకొనే ప్రఖ్యాతి చెందారని గుర్తు చేశారు. వారోత్సవాల నిర్వహణలో సహకరించిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, గ్రామ పెద్దలు, పాఠశాల యాజమాన్యాలకు జిల్లా గ్రంథాలయ సంస్థ తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం కేజీబీవీ విద్యాలయ ప్రిన్సిపల్ లక్ష్మీదేవిని గ్రంథాలయ శాఖ తరపున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేసిన అంగన్వాడీ వర్కర్లు

అయిదు లక్షలు ఇవ్వాలని, ఆఖరి వేతనంలో 50 శాతం పెన్షన్ అమలు చేయాలని, ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలకు పెంచాలని, అంగన్వాడీ హెల్పర్లు డ్యూటీ లో చనిపోతే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, భీమా అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి రిటైర్మెంట్ బెనిఫిట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని, అంగన్వాడీ మరియు హెల్పర్లకు పనికి తగిన వేతనాలు ఇవ్వాలని, ఇంకా మరికొన్ని సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వం పరిష్కరించకపోతే డిసెంబర్ 8వ తేదీ నుండి నిరవధిక సమ్మె కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు టి.రఘురావమ్మ ,కే.సుభాషిని, కే.విజయలత, సుభాషిని, సావిత్రి, అంగన్వాడీలు, హెల్పర్లు పాల్గొన్నారు.

మామిడి రైతులకి శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - ఉలవపాడు : రైతు స్ఫూర్తి కార్యలయం నందు నేషనల్ పెస్ట్ సర్వైలియన్స్ సిస్టం సిబ్బంది ద్వారా రైతు స్ఫూర్తి ఫార్మర్ ప్రోడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్యర్యంలో మామిడి రైతులకు మామిడి యాజమాన్య పద్ధతులు గూర్చి శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సమగ్ర సస్య రక్షణ ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి వీరబాబు రైతులకు పంటలు లో వచ్చు చీడ పీడలు రైతులు గుర్తించి సంబందిత సమస్యక పరిష్కారం ఎన్‌పిఎస్ఎస్ అను యాప్‌లో సమస్యను పొందు పరచిన వెంటనే ఏ తెగులు కు ఎటువంటి మందులు పిచికారీ చేయాలి అనే సమాచారం రైతు యొక్క ఫోన్ లో సమాచారం వస్తుంది అని వివారించారు. తదుపరి శాస్త్రవేత్త దక్షణా మూర్తి మాట్లాడుతూ ప్రస్తుతం మామిడి పూత దశకు చేరువ గా వున్న సమయంలో చె ట్టు కి ఎటు వంటి పోషక విలువలు అందిచాలి పూత పింది దశలో మంగు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో మామిడి రైతులు బి బాల మురళి సిహెచ్ శ్రీనివాసులు ఎ నాగయ్య ఎస్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

షిఫ్ట్ ఆపరేటర్‌కు బీఎస్పీ, జనసేన, సంఘీభావం

విశాలాంధ్ర-మనుబోలు : మనుబోలు మండలం వీరంపల్లి గ్రామ సబ్ స్టేషన్ లో షిఫ్ట్ ఆపరేటర్ భానుచందర్ కు బి ఎస్ పి రాష్ట్ర నాయకుడు జానకి ప్రసాద్ గిరిజన సంఘ రాష్ట్ర నాయకుడు పెంచలయ్య జనసేన సర్వేపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బొబ్బేపల్లి సురేష్ నాయుడు సంఘీభావం తెలిపారు. ఉన్నపలంగా ఉద్యోగ ఉద్వాసనకు గురైన షిఫ్ట్ ఆపరేటర్ భానుచందర్‌ను శుక్రవారం పరామర్శించి తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక మీడియాతో మాట్లాడుతూ నిరుపేద ఎస్టి కుటుంబానికి చెందిన భానుచందర్ పై వేటు వేయడం సమంజసం కాదని విమర్శించారు. భానుచందర్‌కు ఉద్యోగం ఇచ్చేవరకు తమ పార్టీలు అతనికి అండగా నిలుస్తాయని అన్నారు. వెంటనే భానుచందర్‌కు ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులుతోపాటు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తిమ్మారెడ్డి పాలెంలో విజయవంతంగా

రాష్ట్రానికి జగనన్న ఎంతో అవసరం కార్యక్రమం

విశాలాంధ్ర-లింగసముద్రం: వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలోని తిమ్మారెడ్డి పాలెం గ్రామ సచివాలయం నందు జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా మండల స్థాయి నాయకులు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం గ్రామంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి జెండాను ఎగరవేశారు. ర్యాలీగా సచివాలయం వద్దకు వెళ్లి సచివాలయంలో ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డ్ ను గ్రామ సర్పంచ్ వరికూటి పద్మావతి కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిచ్చిపాటి తిరుపతి రెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రివైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాలను కొని ఆడారు గతంలో ఎన్నడూ లేని విధంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల జే సి ఎస్ కన్వీనర్ కృష్ణారెడ్డి తిమ్మారెడ్డి పాలెం ఎంపీటీసీ దగ్గు వెంకటేశ్వర్లు చిన్నపని గ్రామ సర్పంచ్ దామ సీతారామయ్య మరియు సచివాలయ కన్వీనర్లు గృహ సారధులు మండల స్థాయి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు: బుధవారం ముసునూరు వారి పాలెం రైతు భరోసా కేంద్రంలో జరిగిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమశిల జలాశయం లో సోమశిల జలాశయంలో సాగునీరు తక్కువగా ఉన్న మన రైతులు తమ పంట పొలాలను పూర్తిస్థాయిలో పండించుకునేందుకు నీటిని సద్వినియోగం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. వరి నీటి యాజమాన్య పద్ధతులపై రైతులతో గ్రామసభ నిర్వహించడం జరిగినది. ఇందుకూరుపేట ఏడిఏ రాజకుమార్ గారు పాల్గొన్నారు .ఈ సందర్భంగా నీరు సోమశిల జలాశయం నుంచి విడుదల చేశారు కనుక రైతులందరూ నార్లు పోసుకోవాలని తెలియజేశారు తర్వాత ఇప్పటికే నార్లు పోసిన రైతులు పొలాలు దమ్ము చేసుకుని వరి నాట్లు వేసుకోవాలని తెలియజేశారు తరువాత నీటిని పొదుపుగా వాడుకోవాలని నారు పోసిన దగ్గర నుండి పంట పండేంతవరకు నీరు అందుబాటులో ఉండాలంటే రైతులందరూ నీటిని సక్రమంగా వినియోగించుకోవాలని తెలియచేసారు. మండల వ్యవసాయ అధికారి జోత్స్నరాణివ్యవసాయ సిబ్బందితో కలిసి ముత్తుకూరు లో ఉన్న ఏపీజీబీ, యూనియన్ బ్యాంకులను సందర్శించి కౌలు రైతుల రుణాల గురించి తెలుసుకొని మిగతా కౌలు రైతులకు కూడా రుణాలు ఇప్పించవలసిందిగా కోరడం జరిగింది.

గ్రామంలో మోటార్ల వైర్లు చోరీ దొంగలు

విశాలాంధ్ర-లింగసముద్రం మొన్న దార కాని పాడు నిన్న కలవల్ల నేడు మండల పరిధిలోని అన్నేబోయినపల్లి గ్రామాలలో దొంగల వరస దొంగతనాల దెబ్బలకు రైతన్నలు విలవిలలాడుతూ మానసికంగా ఆవేదన చెందుతున్న దారుణ పరిస్థితి దొంగలు కల్పిస్తూ వరుస దొంగ తనాలతో బెంబేలిస్తున్నారు మంగళవారం రాత్రి గ్రామానికి చెందిన 10 వ్యవసాయ మోటార్లకు సంబంధించిన కేబుల్ వైర్లు దొంగలు దొంగిలించగా బుధవారంఉదయం పొలాలకు వెళ్లి చూసిన రైతులు రోదించారు ఎప్పటికైనా పోలీస్ శాఖ గట్టిగా పెట్టి ఓరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలను అరెస్టు చేయాలని రైతులు ప్రాధేయ పడుతున్నారు

రెండు ప్రాంతాల్లో ఓటున్న పేర్లను తక్షణమే తొలగించాలి

- సామాజిక కార్యకర్త, విశ్రాంత ప్రధానోపాధ్యాయిని సి. శారద

విశాలాంధ్ర - కావలి: ఓటర్ల జాబితాలో రెండు ప్రాంతాల్లో ఓటున్న పేర్లను తక్షణమే తొలగించి అధికారులు నిష్పాక్షికంగా విధినిర్వహణ చేయాలని సామాజిక కార్యకర్త, విశ్రాంత ప్రధానోపా ధ్యాయిని సి. శారద డిమాండ్ చేశారు. బుధవారం ఆమె మాట్లా డుతూ రానున్న పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఓటర్ల జాబి తాలో మార్పు చేర్పులు చేసే సందర్భంగా బూత్ లెవల్ ఆఫీసర్లు, సచివాలయ సిబ్బంది తమ విధులను పారద ర్శకంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల నేతలూ సంపూర్ణ సహకారం అందించి రాజ్యాంగ విలువలను కాపాడాలన్నారు. గుర్తించబడిన రెండు, మూడవ కాడర్ నేతలు రెండు చోట్ల తమ పేర్లు ఓటర్ల జాబితాలో ఉన్నా, పట్టించుకోక రెండు చోట్లా ఓట్లేయడానికి సిద్ధపడటం గర్హనీయం అన్నారు. గుర్తింపున్న వ్యక్తులే రాజ్యాంగ విరుద్ధంగా ప్రవ ర్తిస్తే, ఇక సామాన్య ఓటర్ల సంగతి చెప్పనక్కర లేదన్నారు. ఆర్డీవో, మునిసిపల్ కమీషనర్ ఓటర్ల జాబితాను పునఃపరిశీలించి, రెండు చోట్ల ఓటర్ల జాబితాలో పేర్లున్న వ్యక్తులు ఏ రాజకీయ పార్టీ ప్రముఖ నేతలైనా సరే వారి పేర్లను తక్షణమే తొలగించి, రాజ్యాంగ విలువలను కాపాడటం తమ విధుల్లో ప్రధానమని నిరూపించుకోవాలన్నారు.

ప్రజలకు సంక్షేమ పథకాల గురించి వివరించండి

విశాలాంధ్ర-ముత్తుకూరు: ప్రజల్లోకి వెళ్లి వాలంటీర్లు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల సచివాలయం గృహసారధుల కన్వీనర్ నెల్లూరు శివప్రసాద్ కోరారు. బుధవారం ముసునూరువారిపాలెం సచివాల యంలో అభివృద్ధి సంక్షేమ పథకాల పట్టికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ముఖ్యమంత్రిగా మళ్లీ ఎందుకు కావాలి అనే కార్యక్రమం కింద వాలంటీర్లకు ఇప్పటికే శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అర్హులైన వారు ఉంటే వారిని సంక్షేమ పథకాల కోసం ఉన్నతాధికారులకు సిఫార్సు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గండవరపు సుగుణ, జడ్పిటిసి సభ్యులు బందెల వెంకటరమణయ్య, సర్పంచులు ముసుకూరు జనార్ధన్ రెడ్డి, దారా విజయ్ కుమార్, శివ, సచివాలయ డిడిఓ హరికృష్ణ, పైనాపురం పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్, సచివాలయ గృహసారుదుల కన్వీనర్ పట్టపు ప్రశాంతి , ముసునూరు వారి పాలెం గృహసారదుల కన్వీనర్ నడవడి అశోక్, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా వాలంటీర్లకు మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది.

సంక్షోభంలో కూడా సంక్షేమానికి పెద్దపీట వేసిన జగనన్న

జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు పట్టణ పరిధిలోని తూర్పు వడ్డి పాలెం సచివాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది ఈకార్యక్రమంలో జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ పాల్గొని మాట్లాడుతూ సంక్షోభ సమయంలో కూడా సంక్షేమానికి పెద్దపీట వేశారు. మున్సిపల్ మేనేజర్ చంద్రమోహన్ అధ్యక్షతన జరిగిన సభలో పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలను అట్టడుగు స్థాయిలో ఉన్న వర్గాల ప్రజలు వద్దకు సంపూర్ణంగా చేరాలనే ఆశయం తోనే జగనన్న సంక్షేమం అభివృద్ధి పథకాలను అందిస్తున్నారని సంక్షేమం పొందిన లబ్దిదారుల మోములో ఆనందం వ్యక్తం అవుతోంది అని అన్నారు . జనార్దన స్వామి ఆలయం ఛైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం మాట్లాడుతూ కందుకూరు అర్బన్ పరిధిలో శాసనసభ్యులు మానుగుంట మహిధరరెడ్డి నాయకత్వంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ఎటువంటి దళారులు మధ్యవర్తులు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి చేరుతున్నాయి అని అన్నారు .వ ఈకార్యక్రమం కృష్ణ బలిజ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాశం కుమారి కొండయ్య, జిల్లా బి సి సెల్ అధ్యక్షులు జాజుల కోటేశ్వరరావు ,ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ పక్రుద్ధీన్ ఆలీ అహ్మద్, యువజన కార్యదర్శి గణేషం గంగిరెడ్డి , నియోజకవర్గ మీడియా ప్రతినిధి దాసరి మాల్యాద్రి సచివాలయం కన్వీనర్లు పిడికిటి శంకర్, దాసరి బాలాజీ,తన్నీరు రమేష్ అడ్మిన్ సెక్రటరీ వంశీ వైయస్సార్ సిపి నేతలు శింగరాజు పవన్ కుమార్, తన్నీరు రమేష్, తన్నీరు గోవిందు, కుంచాల పద్మ, తన్నీరు వినయ్, యన మల మురళీ,దాసరి వీరనారాయణ, లక్ష్మమ్మ, కందుకూరి శ్రీనివాస దీక్షి తులు ,రేణమాల అయ్యన్న , తలపనేని గోపి, షేక్ రహీం ,ద్రోణాదుల చైతన్య ,షేక్ బికారి, మల్లిబోయిన శివకృష్ణ యాదవ్,,షేక్ రిజ్వాన్, ఆలూరి సుందరరావు, తన్నీరుఓంకారం, అయుబ్ ఖాన్ పఠాన్ గృహ సారథులు వాలంటీర్లు జంగిలి సుబ్బారావు, పార్వతీ,రమ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి పోటీలకు తేజ వికాస్

విశాలాంధ్ర-ముత్తుకూరు: సెపక్ తక్రా అండర్ 14 రాష్ట్రస్థాయి పోటీలకు ముత్తుకూరు శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి తేజ వికాస్ ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ చెన్నయ్య తెలిపారు. బుధవారం పాఠశాలలు విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన ఏలూరులో జరిగే అండర్ 14సపక్ తక్రా రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా నుండి పాల్గొంటారని ఆయన తెలిపారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ అక్టోబర్ 14,15 తేదీలలో ముత్తుకూరు ఉన్నత పాఠశాలలో మండల స్థాయి పాఠశాలల ఆటలు పోటీలు జరిగాయని, అందులో ప్రతిభ కనబరిచిన కడిమాల తేజ వికాస్ ను జిల్లా స్థాయికి ఎంపిక చేయడంతో అక్టోబర్ 27న నెల్లూరులోని ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో ఉన్నత ప్రతిభ కనబరిచిన వికాసం ఈ జిల్లా నుండి రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలలో పాల్గొనేందుకు చేశారని ఆయన తెలిపారు. జిల్లా తరఫున రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటున్న వికాస్ ను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-మర్రిపాడు: మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పెంచలయ్య బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు వర్షాకాలంలో మెరుగైన వైద్యసేవలు అందించేందుకు గాను డాక్టర్స్ కు పలు సూచనలు చేశారు.ప్రభుత్వ ఆస్పత్రిలో రికార్డులు నిర్వహణ అంశాలపై ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ లు గోపినాథ్ , శాంతి మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బర్రెలక్క ప్రచారానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలోని చాగళ్లు లోని కొందరు యువకులు మరియు నాయకులు కలిసి ఆమెకు ఆర్థిక సహాయం అందచేసే విధంగా సన్నాహాలు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్వతంత్ర అభ్యర్థి గా ఎన్నికల బరిలో దిగిన బర్రెలక్క అనే అభ్యర్థి నిరుద్యోగ యువతకు ఆదర్శంగా ఎన్నికల బరిలో దిగి ఆదర్శంగా నిలిచిన విషయం విదితమే అయితే తనకు ప్రచారానికి మరియు ఆర్థిక సహాయం అందించే విధంగా కొందరు ముందుకు వచ్చి ప్రచారంలో పాల్గొనేందుకు మరియు ఆర్థిక సహాయం అందించే విధంగా కొందరు నాయకుల తో కలిసి ముందుకు నడుస్తున్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి నిర్ణయం ని ఎవరైనా స్వాగతించాలని అభిప్రాయపడ్డారు

రామవరప్పాడు లో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-జలదంకి: జలదంకి మండలంలోని రామవరప్పాడు పంచాయతీ పరిధిలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఉదయగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ, వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి కి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. మరలా జగనన్న ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సింగయ్య,పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి ఇస్కా మదన్ మోహన్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు రవీంద్రా రెడ్డి,జెడ్పీటీసీ శివలీలమ్మ, సర్పంచ్ లు రావి ప్రసాద్ నాయుడు,తమ్మినేని సతీష్, బి. కృష్ణా రెడ్డి,నాయకులు వల్లం రెడ్డి నర్సారెడ్డి, గుర్రం జగ్గయ్య నాయుడు, గొట్టిపాటి ప్రసాద్ నాయుడు,పులిమి బాబుల్ రెడ్డి,వి. మురళి, జాజుల మాధవ, రమేష్, సురేష్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ల్ణ

వర్షాలపట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి కాకాని

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు :రాబోయే రోజుల్లో భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో ఎటువంటి ప్రాణ,ఆస్తి నష్టం లేకుండా అన్నిముందస్తుజాగ్రత్తచర్యలుతీసుకోవలసిందిగా జిల్లా యంత్రాంగాన్ని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్‌ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో వర్షాల నేపథ్యంలో ముఖ్య శాఖల అధికారులతో మంత్రి కాకాణి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో గత అనుభవాల దృష్ట్యా ఈ సీజన్లో అసాధారణవర్షపాతంనమోదవుతుందని, అందువల్ల ప్రస్తుత సాధారణ వర్షాలను తేలిగ్గా తీసుకోకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఈ నెల 24,25 తేదీల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందనే వాతావరణ శాఖహెచ్చరికలనేపథ్యంలోసంబంధిత అధికారులు ఎటువంటి అలసత్వానికి తావులేకుండాఅన్నిముందస్తుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా బలహీనంగా ఉన్న చెరువు కట్టలు, కాలువ కట్టల విషయంలో శ్రద్ధ వహించాలన్నారు. బలహీనంగా ఉన్న కల్వర్ట్ ల వద్దతగినబందోబస్త్‌ఏర్పాట్లు చేయాలని పంచాయతీరాజ్,ఆర్%డ% బి, పోలీస్ అధికారులను ఆదేశించారు. సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకుని అందుకనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు, అవసరమైన వసతులతో కూడిన పునరావాస కేంద్రాలుఏర్పాటు చేసేందుకు జిల్లా యంత్రాంగంసన్నద్ధంగాఉండాలన్నారు. కొన్ని సందర్భాల్లో ఆకస్మికంగా భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున, అటువంటి పరిస్థితుల్లో సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగాఉంటూ ఆస్తినష్టం, ప్రాణనష్టం సంభవించకుండా అన్ని ముందస్తుచర్యలు తీసుకొని ప్రజలకు అండగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్, కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక, ఏ ఎస్ పి హిమవతి, డిఆర్ఓలవన్న, వ్యవసాయ శాఖ జెడి సత్యవతి, అడిషనల్ డియంహెచ్ఓ ఖాదర్ వలి, నెల్లూరు కావలి ఆర్డీవోలు మలోల, శీనానాయక్, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ కుమారుని వివాహ వేడుకల్లో కాకాణి

విశాలాంధ్ర -మను బోలు: మనుబోలు మండలం కాగితాలపూరు ఎంపీటీసీ గుమ్మడి వెంకటసుబ్బయ్య యాదవ్ తనయుడు సరేష్ వివాహ వేడుకల్లో బుధవారం వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా కోదండ రామపురంలో జె సి ఎస్ కన్వీనర్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి చెల్లెలి వివాహ వేడుకలు, అంబేద్కర్ నగర్ లో మాజీ వార్డ్ మెంబర్ నాగమణి కుమార్తె వివాహ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. గూడూరు లోని వీఎస్ఆర్ కళ్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకల్లో మంత్రి తో పాటు నాయకులు చిట్టమూరు అజయ్ కుమార్ రెడ్డి, హరి గోపాల్ రెడ్డి, సాయి మోహన్ రెడ్డి, అడపాల శివకుమార్ రెడ్డి, దాసరి భాస్కర్ గౌడ్, చెముడుగుంట ఏడుకొండలు, గుమ్మా రవీంద్ర ,ఎస్ కే చాన్ బాషా జెట్టి సురేందర్ రెడ్డి, ముంగర రవీంద్ర రెడ్డి, సోషల్ మీడియా కో కన్వీనర్ గుంజి రమేష్, మండల వ్యాప్తంగా అధికారులు నాయకులు పాల్గొన్నారు.

వర్షాల్లో నీటి విడుదల ఆపి పొదుపు చేయడం మంచిది

సోమశిల ప్రాజెక్ట్ మాజీ ఛైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు

విశాలాంధ్ర - కావలి: బంగాళాఖాతం లో ఏర్పడిన ద్రోణి ప్రభావంతో జిల్లాలో వర్షాలు పడుతున్న కారణంగా కొద్ది రోజులు సోమశిల ప్రాజెక్ట్ నుండి నీటి విడుదల ఆపి, నీటిని పొదుపు చేయడం మంచిదని సోమశిల ప్రాజెక్ట్ మాజీ ఛైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు అధికారులను కోరారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కొంత ప్రాంతంలోని 2లక్షల ఎకరాలకు మాత్రమే నీటి కేటాయింపులు చేయడం జరిగిందని, మిగిలిన కావలి కాలువ, ఉత్తర కాలువ, కనుపూరు కాలువ, దక్షిణ కాలువలకు నీటి కేటాయింపులు చేయలేదన్నారు. వర్షాలు పడుతున్న కారణంగా నీటి విడుదల ఆపి పొదుపు చేయడం, అలాగే ఇప్పుడు రాయలసీమ జిల్లాలో పడుతున్న వర్షాలు, పెన్నా పై ప్రాంతం నుంచి వచ్చే నీరు, ఇలా మొత్తం మరో 20 టీఎంసీలు వస్తే, అన్ని కాలువలు కు నీరు ఇవ్వ వచ్చున్నారు. దీనితో నెల్లూరు జిల్లా రైతాంగం అందరికీ పంటలు పండుతాయని, కావున నీటిని వృధా కానీయకుండా చూడాలన్నారు. నీటి పొదుపు విషయంలో గతంలో అనుభవం ఉన్న ఇంజినీర్లు, రైతు నాయకుల సూచనలు తీసుకో వలసినదిగా ఆయన అధికారులను కోరారు.

కులగణన ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయండి: కమిషనర్

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన ప్రక్రియను నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని సచివాలయాల కార్యదర్శులను కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. కులగణన, ఓటరు ముసాయిదా జాబితా, ఆడుదాం ఆంధ్రా ఇతర అంశాలపై సమీక్షా సమావేశాన్ని స్థానిక కస్తూర్బా కళాక్షేత్రంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 27 వ తేదీ నుంచి కులగణన కార్యక్రమాన్ని ప్రారంభించ నున్నామని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలను సర్వేలో మమేకం చేసి సమగ్రమైన సర్వే వివరాలను సేకరించాలని కమిషనర్ సూచించారు. డిసెంబరు 3 వ తేదీ వరకు అన్ని వర్గాల ప్రజలనుంచి కులగణన వివరాలను సేకరించి సమగ్రమైన సమాచారాన్ని అందించాలని కమిషనర్ సూచించారు. ఓటరు జాబితా రూపకల్పనకు అవసరమైన తుది ఓటరు ముసాయిదాలో మార్పు చేర్పులకు అవసరమైన అన్ని ఫారంలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులందరికీ ఓటర్లుగా అవకాశం కల్పించాలని కమిషనర్ సూచించారు. పెండింగు దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో విచారించి అర్హులకు ఓటరు జాబితాలో స్థానం కల్పించాలని సూచించారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించి, పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనేలా సచివాలయాల పరిధిలో ప్రచారం కల్పించాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టి.పి.ఆర్.ఓ ప్రసాద్, నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో పిఎంపి వైద్యుల సేవలు అమోఘం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ఎంసీఎస్ కళ్యాణమండపం నందు సాధన హాస్పిటల్, పివిఆర్ హాస్పిటల్, శ్రీవత్స చెస్ట్ అండ్ చిల్డ్రన్ క్లినిక్, శ్రీ స్కిన్ అండ్ హెయిర్ క్లినిక్ వారి సౌజన్యంతో, సివి అండ్ పి హెచ్ పి డబ్ల్యు అసోసియేషన్ జిల్లా సర్వసభ్య సమావేశము బుధవారం జరిగింది .ఈ సందర్భంగానూతన వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డి ఎం అండ్ హెచ్ ఓ డెమో బి శ్రీనివాసరావుమాట్లాడుతూ గ్రామాల్లో తరతరాల నుంచి గ్రామీణ పీఎంపీ వైద్యులే దేవుళ్ళని, ప్రజలకు సేవ చేస్తున్నారని, వారి సేవలు మర్చిపోలేము అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డెమో బి శ్రీనివాసులు అన్నారు. గతంలో పీఎంపీ అసోసియేషన్ గా ఉన్న సంస్థ నేడు కమ్యూనిటీ పారా మెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గా రిజిస్ట్రేషన్ చేయబడిందని, అయినా సేవలో మార్పు లేదన్నారు. గ్రామాలు, అడవులు, కొండ ప్రాంతాల్లో కూడా సేవలందిస్తున్న ఘనత ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ కే దక్కుతుంది అన్నారు. రోగులకు ప్రాథమికవైద్యం చేసి అనంతరం అత్యవసర చికిత్స కోసం పట్టణాలకు, ప్రభుత్వ ఆసుపత్రికి పంపుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా సేవే ధ్యేయంగా అతి తక్కువ ధరకు తరతరాల నుంచి సేవ చేస్తున్నారనిఆయనకొనియాడారు రోగులకు సేవ చేయడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రచారాలను గ్రామస్థాయికి తీసుకువెళ్లే ఘనత వీరికే దక్కుతుందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడినప్పుడు, గ్రామాలలో దైవకార్యాలు జరుగుతున్నప్పుడు వీరు చేస్తున్న సేవలు ఎనలేనివని ఆయన కొనియాడారు. చట్టబద్ధంగా, ధర్మబద్ధంగా ఈ సంస్థ పనిచేస్తుందని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆర్థోపెడిక్ వైద్యులు డా.పి. అశ్విన్ కుమార్, లాప్రోస్కోపిక్ సర్జన్ డా.పి. చైతన్య కుమార్ రెడ్డి, గైనకాలజిస్ట్ డా.పి. వినీల రెడ్డి, చెస్ట్ వైద్యులు డా. కే. కళ్యాణి, చిన్న పిల్లల వైద్యులు డా.కే. చిరంజీవి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు ఏ అనారోగ్య సమస్య వచ్చినా ప్రథమంగా అక్కడ ప్రాథమిక వైద్య సేవలు అందించేది పీ. హెచ్.పీ వైద్యులనే సంప్రదిస్తారని, వారు ప్రాథమిక చికిత్స అనంతరం క్లిష్టతరమైన, కష్టతరమైనటువంటి కేసులను దగ్గరలోని ప్రభుత్వ వైద్యశాలకు గాని, నగరంలోని కార్పొరేట్ వైద్యశాలకు గాని పంపించి రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూస్తున్నారని, ఇలాంటి వారు ప్రాథమిక వైద్యం మీద అవగాహన కలిగి ఉన్నట్లయితే ప్రజలకు మరింత వైద్య సేవలు అందిస్తూ, ప్రజల ప్రాణరక్షణను నిలిపేందుకు దోహదపడతారని, వీరికి ఈరోజు అత్యవసర పరిస్థితుల వైద్యం మీద అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకర్ రావు మాట్లాడుతూ గతంలో పీఎంపీ అసోసియేషన్ గా ఉన్న సంఘాన్ని ప్రభుత్వ చట్టాల ప్రకారం కమ్యూనిటీ పారామెడిక్స్ గా మార్చుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని, ఈ సంఘం పేరుతో ఇంకనుంచి మనుగడ సాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి బి టి రాజు, సహాయ కార్యదర్శి కే. జనార్దన్, పీహెచ్‌పి జిల్లా గౌరవ అధ్యక్షులు అనుముల జయప్రకాష్, న్యాయ సలహాదారు రమాదేవి, వేణుగోపాల్, సత్తార్, శ్రీనివాసులు, శేషయ్య, వీరయ్య, రామదాసు, ప్రసాద్ తదిత రులతో పాటు జిల్లాలోని 250 మంది సభ్యులు పాల్గొని వైద్య విజ్ఞానాన్ని అలవరుచుకున్నారు.

జెన్కో ప్రాజెక్టు భద్రతపై

మాక్ డ్రిల్

విశాలాంధ్ర-ముత్తుకూరు: ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ ప్రాజెక్ట్ ను ఉగ్రవాదులు చుట్టుముట్టినప్పుడు భద్రతా సిబ్బంది ప్రాజెక్టు భద్రతకై ఎలా చేయాల్సి ఉంటుందని అంశంపై ప్రాజెక్టులు మార్క్ డ్రిల్ నిర్వహించారని హెచ్ఆర్ భాస్కరరావు తెలిపారు. శ్రీ దామోదరం సంజీవయ్య సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులో ప్రాజెక్టు భద్రత నిర్వహించడం జరిగిందని ప్రాజెక్టుకు ఉగ్రవాదులు ప్రవేశించినప్పుడు తీసు కోవాల్సిన చర్యలపై ఎస్ఐఎఫ్, ఏపీ జెన్కో, సివిల్ పోలీస్, యాక్టివ్ రిజర్వ్ పోలీస్, మెడికల్ టీం లకు అవగాహన కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ మార్క్ డ్రిల్ లో ఆక్టోపస్ క్రైమ్ ఎస్సీ రవిచంద్ర, డిఎస్పీ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.

టిడ్కో గృహాల పనులను వేగవంతం చేయండి:మేయర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : నగర పాలక సంస్థ పరిధిలోని 12 డివిజన్ అల్లీపురం టిడ్కో గృహసముదాయాల తుది దశ నిర్మాణ పనులను వేగవంతం చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తేవాలని టిడ్కో హౌసింగ్ విభాగం అధికారులను మేయర్ స్రవంతి జయవర్ధన్ ఆదేశించారు. పనుల పురోగతిపై సమీక్షా సమావేశాన్ని కార్పొరేషన్ లోని మేయర్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుది దశలో జరుగుతున్న అల్లీపురం టిడ్కో గృహ సముదాయాల పనుల గురించి హౌసింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. దాదాపు 11,424 ఇళ్ళు అల్లీపురం గృహసముదాయంలో నిర్మాణం జరుపుకున్నాయని, ప్రధానంగా గృహసముదాయానికి తాగునీటిని సరఫరా చేసే పైప్ లైన్ మరమ్మత్తు పనులను ఎప్పటిలోగా పూర్తి చేస్తారని ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు. ఒక కోటి డెబ్బై లక్షల రూపాయలతో 550 మీటర్ల నూతన పైప్ లైన్ నిర్మాణాన్ని చేపట్టి త్వరితగతిన పనులను పూర్తి చేసి ప్రజలకు టిడ్కో గృహాలను వీలైనంత త్వరగా అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. యస్.టి.పి డ్రెయిన్ పనులు 80 శాతం పూర్తి అయిందని, పూర్తి కావాల్సిన పనులను వెంటనే పూర్తి చేస్తామని తెలియజేశారు. ఈ సమీక్షా సమావేశంలో టిడ్కో హౌసింగ్ ఈ.ఈ, డి.ఈ, మునిసిపల్ ఎస్ఈ ఈఈ., డిఈ., ఏ.ఈ., యల్‌టి మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

సజ్జలను కలిసిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిప్రైవేట్ స్కూల్స్ రికగ్నిషన్ పెంపుకు సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి ప్రభుత్వ ఉపాధ్యాయులకు సంబంధించిన, కాంట్రాక్ట్ లెక్చరర్లకు సంబంధించిన ప్రక్రియ వీలైనంత త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని అలాగే కేజీబీవీ లలో పనిచేస్తున్న సిఆర్టిలకు మినిమం టైం స్కేల్ వర్తింపు. గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్న వారికి 2015 ప్రకారం జీతాలు పెంపులకు 23% జీతాల పెంపు గురించి, సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ పిఈటి లకు పార్ట్ టైం హోదా మార్పు, మినిమం టైమ్ స్కేల్ వర్తింపు చేయుట, మున్సిపల్ స్కూల్స్ లో మిగిలిన లాంగ్వేజ్ పండిట్, పీఈటీలకు స్కూల్ అసిస్టెంట్ గా ప్రమోషన్స్ కల్పించుట. అలాగే 2015లో టీటీడీలో చేరిన కాంట్రాక్ట్ టీచర్స్ క్రమబద్ధీకరణ చేయుట తదితర అంశాలపై సజ్జల రామకృష్ణారెడ్డి తోచంద్రశేఖర్ రెడ్డి చర్చించారు. వీలైనంత త్వరగా అన్నిటికీ పరిష్కారం చూపుతామని సజ్జల రామకృష్ణారెడ్డి హామీ ఇచ్చారు.